

పోతురాజుపల్లి గ్రామంలో మాట్లాడుతున్న చింతం సదానందం

## 'ప్రజా సేవకుడు ధర్మారెడ్డిని గెలిపించాలి'

గీసుగొండ, నవంబర్ 6: ప్రజా సేవకుడు, బీఆర్ఎస్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని మళ్లీ గెలిపించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం అన్నారు. గ్రేటర్ 15, 16వ డివిజన్లలోని గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు సమావేశాలు నిర్వహిస్తూ ధర్మారెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పోతురాజుపల్లి గ్రామంలోని యువత బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీల నుంచి పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చింతం సదానందం మాట్లాడుతూ ధర్మారెడ్డి గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. బీఆర్ఎస్ నాయకుడు సుంకరి శివకుమార్ మాట్లాడుతూ విలీన గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత ధర్మారెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకులపల్లి మనోహర్, బీఆర్ఎస్ నాయకులు గజ్జి రాజు, బాబు రావు, రేణుక, ధర్మేంద్ర, ఉజ్వల్, శ్రవణ్‌కుమార్, చిదంబరం, వెంకటేశ్వర్లు, లవ్ రాజు, నర్సయ్య పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న రాంచంద్రాపురం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులు

## ఎమ్మెల్యే చల్లాకు విరాళాల అందజేత

సంగెం, నవంబర్ 6 : సంగెం మండలంలోని రాంచంద్రాపురం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులు సోమవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఎన్నికల ఖర్చులకు రూ.10,116 విరాళంగా అందజేశారు. అలాగే, తిమ్మాపురం గ్రామానికి చెందిన సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి యాదవ్ రూ.20వేలు ఎమ్మెల్యేకు అందజేశారు. ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డి గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బోంపెల్లి దిలీప్‌రావు, దోపతి సమ్మయ్య, కత్తి రమేశ్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో నగదు, మద్యం పట్టివేత

నడికూడ/గీసుగొండ, నవంబర్ 6 : నడికూడ మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో రూ.3లక్షల నగదును సోమవారం పట్టుకున్నారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ కారులో సరైన పత్రాలు లేకుండా రూ.3లక్షలు నగదు లభించిందని ఎస్‌ఐ రవీందర్ తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నగదును సీజ్ చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అందజేసినట్లు తెలిపారు. అలాగే, గీసుగొండ మండలం చంద్రయ్యపల్లిలో ఓ కిరాణ షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా సోమవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నట్లు సీఐ రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా రూ.9,600 మద్యాన్ని సీజ్ చేసి, నిర్వాహకుడు గోపతి కుమారస్వామిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దాడుల్లో కానిస్టేబుల్ వెంకన్న పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సోదా రామకృష్ణ

## 'విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి'

పరకాల, నవంబర్ 6 : మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని దళితబంధు కమిటీ పట్టణ కన్వీనర్ సోదా రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు పరకాల పట్టణంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోదా రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఈ నెల 11న హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, నాయకులు రాజు, గోవిందు, మహిపాల్, గడ్డం సుమన్, చిందు కిషన్, సమ్మయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి వలసల వెల్లువ

### కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నడికూడ : పార్టీ కండువా కప్పి యువతను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



దామెర : హమాలీ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నడికూడ, నవంబర్ 6 : ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. వారిని ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలు, బీజేపీ మత రాజకీయాలు నచ్చకనే అందరూ ఆ పార్టీలను వీడుతున్నారన్నారు. బీఆర్ఎస్‌తోనే యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం యువత ముందుండాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో జమలాపురం కర్ణాకర్, కోడెం రాకేశ్, తంగెళ్ల ప్రియతంరెడ్డి, తాళ్లపల్లి సాయికృష్ణ, బండి అజయ్, కిన్నెర రాజ్‌కుమార్, పుస్కూరి రామోజి, పాడి వంశీకృష్ణ, సిట్టె శంకర్‌రావు, నాగుర్ల వెంకటేశ్, ఇట్టబోయిన అజయ్, మోడె నితీశ్, గోరింటల అభిలాష్, కోడెం సృజన్, సూదుల సాయిచరణ్, కోడెం ప్రణీత్, బాణాల ప్రణయ్, కోడెం శ్రీరామ్, జుంకజువ్వ తిరుపతి, రవితో పాటు 50 మంది కి పైగా ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు దురిశెట్టి చంద్రమౌళి, నందికొండ గణపతిరెడ్డి, నందికొండ జయపాల్‌రెడ్డి, సర్పంచ్ తిప్పర్తి సాంబశివారెడ్డి, కోడెపాక కుమారస్వామి, గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేశ్, నాయకులు పాడి చంద్రారెడ్డి, వర్ణం శ్రీధర్‌రెడ్డి, రవీందర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు. కాగా, చర్లపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోగుల సమ్మిరెడ్డి, రావుల నారాయణ, నందికొండ వాసుదేవరెడ్డి తదితరులు కూడా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

**కోగిల్వాయి హమాలీల ఆధ్వర్యంలో..**

దామెర : మండలంలోని కోగిల్వాయికి చెందిన హమాలీ సంఘం నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి మద్దతు తెలుపుతూ సోమవారం బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో తిరుగుతున్న ప్రతిపక్షాలు.. వారు పాలించే రాష్ట్రాల్లో ఏయే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయో నిలదీయాలన్నారు. వారు చెప్పే మోసపూరిత మాటలను నమ్మవద్దని సూచించారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సురక్షితంగా ఉంటుందన్నారు. మరోసారి సీఎం కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో నీల ఓదెలు(అధ్యక్షుడు), సాదు రాజు(ఉపాధ్యక్షుడు), రఘుపతి, అనిల్, శ్రీనివాస్, ప్రవీణ్, కార్తీక్, వెంకటేశ్, వినయ్, రవి, కిషన్, రాజు, కేశవులు, సుదర్శన్, ఎల్లయ్య, రవి ఉన్నారు.

## సంగెంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

సంగెం, నవంబర్ 6 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, కందకట్ల నరహరి, సంగెం సర్పంచ్ గుండేటి బాబు, ఎంపీటీసీ మల్లయ్య, అప్పె నాగార్జునశర్మ, కోడూరి సదయ్య, మునుకుంట్ల కోటేశ్వర్, పులి వీరస్వామి పాల్గొన్నారు.

## చల్లాకు ఆర్ఎంపీల సంఘం మద్దతు



చల్లా ధర్మారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న ఆర్ఎంపీలు

సంగెం, నవంబర్ 6 : పరకాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి సంగెం మండల ఆర్ఎంపీల సంఘం పూర్తి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించింది. సోమవారం మండలంలోని కాపులకనపర్తిలో ఎమ్మెల్యే ధర్మారెడ్డిని సంఘం బాధ్యులు కలిసి ఎన్నికల్లో తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. దీంతో ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆర్ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంధ్రకోటి రవి, మండల అధ్యక్షుడు ఆవునూరి రాజు, ఉపాధ్యక్షుడు జి.కుమారస్వామి, కార్యదర్శి పేరాల లక్ష్మీనర్సయ్య, కోశాధికారి శేగంటి సురేశ్, వేల్పుల సంపత్, కలకొండ దేవేంద్రాచారి, నాగబెల్లి లింగమూర్తి, ఎం కుమారస్వామి, బోగి కమలాకర్, సాంబయ్య పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో 'చల్లా' గెలుపు ఖాయం

### గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం



పరకాల : నాగారం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



నడికూడ : కంఠాత్మకూరులో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

పరకాల, నవంబర్ 6 : వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపు ఖాయమని నాగారం సర్పంచ్ వెలంగందుల కృష్ణ అన్నారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సింగాడి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చల్లా గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ప్రజలను కలిసి బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక నిధులు వెచ్చించి, గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. గ్రామంలో నూతన జీపీ కార్యాలయం, రైతు వేదిక, వైకుంఠధామాన్ని నిర్మించుకోవడంతో పాటు పల్లె ప్రకృతి వనం ఏర్పాటుతో గ్రామంలో ఆహ్లాదకర వాతావరణం నెలకొందన్నారు. అంతేకాకుండా పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి ఇచ్చిన ఘనత కూడా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిదేనని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఘంటా సమ్మిరెడ్డి, ఉపసర్పంచ్ లతా విక్రమ్, శంకర్, తాళ్ల శశిధర్, ప్రసాద్, రాజేందర్, పెండెల రోషన్, విష్ణు, మచ్చ సురేశ్, ఏకు మహేందర్, పెండెల రవీందర్, కుమార్, మచ్చ నందకిశోర్, మారబోయిన రాజు, కేతపాక రవి, కేతపాక కిరణ్, వీరస్వామి, కత్తెర కన్నయ్య పాల్గొన్నారు.

**కంఠాత్మకూరు గ్రామంలో..**

నడికూడ : మండలంలోని కంఠాత్మకూరులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలను నమ్మవద్దన్నారు. ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రేకుల సతీశ్, బీఆర్ఎస్ ఇన్‌చార్జి గోల్కొండ సదానందం, ప్రధాన కార్యదర్శి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.